పర్సా ఆశయసాధన కోసం కృషి చేయాలి

సీఐటీయూ నేతలు పాలడుగు, సీహెచ్ నర్సింహారావు

- కోల్‌కతాలో పర్సా ఏడో వర్ధంతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఐటీయూ అగ్రనేత పర్సాసత్యనారాయణ కార్మిక హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు నడిపారనీ, ఆయన ఆశయసాధన కోసం కృషి చేయాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ నర్సింహారావు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా వర్కింగ్ ఉమెన్ కన్వెన్షన్ సందర్భంగా ఆదివారం కోల్‌కతాలో పర్సా సత్యనారాయణ వర్ధంతిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి పాలకులు కార్మికులు, కార్మిక హక్కులు, కార్మిక చట్టాల పై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా సమైక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి విభజన రాజకీయాలకు పాల్పడుతున్న బీజేపీ తీరును ఎండగట్టాలన్నారు. పర్సా మహోన్నత నాయకుడనీ, ఉన్నత విలువల కోసం పాటుపడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మ. రాష్ట్ర కార్యదర్శులు ఎస్వీ.రమ, ఆర్.త్రివేణి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేబీ రాణి రాష్ట్ర కార్యదర్శులు కె ధనలక్ష్మి, సబ్బరావమ్మ, కె.స్వరూపరాణి, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో...

హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం పర్సా సత్యనారాయణ ఏడో వర్ధంతిని ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పర్సా సత్యనారాయణ ప్రపంచ పరిణామాలపై అవగాహన కలిగి ఉన్న విజ్ఞాన గని అని కొనియాడారు. సీఐటీయూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేసి కార్మికోద్యమాన్ని నిర్మించారని చెప్పారు. సింగరేణిలో ఉద్యోగిగా ఉండి నిజాం, జమీందారీ వ్యవస్థకు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని వివరించారు. కార్యకర్తలకు చైతన్యం కలిగించడంలో ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం పోరాడటంలో భాగంగా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ప్రజానాయకుడని ప్రశంసించారు. పర్సాజీవితం కార్మికవర్గానికి ఆదర్శప్రాయమన్నారు. కార్మికుల హక్కులను కాపాడం కోసం ప్రపంచ కార్మికులను ఏకం చేసి సామ్రాజ్య వాదుల, పెట్టుబడిదారుల దోపిడీ నుంచి కార్మిక వర్గాన్ని విముక్తి చేసేందుకు డబ్ల్యూఎఫ్‌టీయూ పనిచేస్తున్నదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రాజారావు, కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, కూరపాటి రమేష్, పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాలకు కేటీఆర్

- లండన్ నుంచి బయల్దేరిన రాష్ట్ర మంత్రి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సోమవారం నుంచి దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు పాల్గొననున్నారు. నాలుగు రోజులపాటు లండన్‌లో పలు ప్రముఖ సంస్థలతో ఆయన సమావేశాలు నిర్వహించిన విషయం తెలిసిందే. అనంతరం లండన్‌లోని హీత్రో విమానాశ్రయం నుంచి ఆదివారం బయల్దేరి జ్యూరిక్ చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో దావోస్‌కి రాత్రికి వెళ్తారు. సోమవారం నుంచి అక్కడ జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో పాల్గొనే మంత్రి ప్రపంచంలోని పలు ప్రతిష్టాత్మక కంపెనీలతో సమావేశమవుతారు. మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశాల్లో ప్రధాన సమావేశ మందిరంలో జరిగే పలు చర్చల్లో పాల్గొంటారు. తర్వాత 26వ తేదీన స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ నగరంలో పలు కంపెనీల ప్రతినిధులతో ఆయన సమావేశమవుతారు. లండన్ నుంచి వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాలకు బయల్దేరిన మంత్రి కేటీఆర్ బృందానికి టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ శాఖ కార్యకర్తలు వీడ్కోలు పలికారు.

పంటల ప్రణాళికపై రేపు రాష్ట్ర సదస్సు

- పోస్టర్ ఆవిష్కరించిన రైతు సంఘం నేతలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మారుతున్న పరిస్థితుల్లో పంటల ప్రణాళిక ఎలా ఉండాలనే అంశంపై అరిబండి ఫౌండేషన్, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర సదస్సు జరగనుంది. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు, సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, టి సాగర్, సహాయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ తదితరులు ఆవిష్కరించారు. అరిబండి లక్ష్మినారాయణ నాలుగోవ వర్ధంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న ఈ సదస్సులో వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ రాజిరెడ్డి, అరిబండి ఫౌండేషన్ చైర్మెన్ అరిబండి ప్రసాదరావు, కార్యదర్శి డాక్టర్ అరిబండి మనోహర్, కోశాధికారి డాక్టర్ అరిబండి అనిల్‌కుమార్, సభ్యులు డాక్టర్ పీవీ అమర్‌నాథ్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

పప్పుగింజల సాగును ప్రోత్సహించాలి

- మంత్రి నిరంజన్‌రెడ్డికి వడ్డే శోభనాద్రీశ్వరరావు సూచన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అపరాల సాంకేతిక మిషన్ పథకం (1985-1989) తరహాలో ప్రస్తుతం అపరాలు, నూనె, పప్పుగింజల సాగును ప్రోత్సాహించాల్సిన అవసరముందని ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రిగా చేసిన వడ్డే శోభనాద్రీశ్వరరావు సూచించారు. పంటల వైవిధ్యీకరణ తప్పనిసరి అనీ, వరి సాగు నుంచి పప్పు, నూనె గింజల సాగు వైపు రైతులు మళ్లాలని కోరారు. ఆయిల్ పామ్ సాగును రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడం ఆహ్వానించదగ్గ పరిణామమని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో శోభనాద్రీశ్వరరావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ విధానాలు భేష్‌గా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ మద్దతుధరల విషయంలో అవలంభిస్తున్న లోపభూయిష్ట విధానాల మూలంగా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు పంట ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని కోరారు.

సాధ్యంకాని చోట ఆర్ఆర్ఆర్ ఇంటర్‌ఛేంజర్

- రైతులు, ఇతరుల ఫిర్యాదు
- భూసేకరణకు తీవ్ర అభ్యంతరాలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రీజినల్ రింగు రోడ్డు(ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం నిర్మాణం చేపట్టిన భూసేకరణపై తీవ్ర అభ్యం తరాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఇప్పటికే ఇచ్చిన రెండు గెజిట్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో అభ్యంతరాల స్వీకరణ తుదిదశకు చేరుకుంది. భువనగిరి, ఆందోల్-జోగిపేట్ నుంచి 20 ఫిర్యాదులకుపైగా వచ్చాయి. చౌటుప్పల్, ఆందోళ్-జోగిపేట్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామాల నుంచి ఈ అభ్యంతరాలు వచ్చాయని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఏఐ) అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్ 19వ తేదీన కేంద్ర రోడ్డు రవాణా శాఖ విడుదల చేసిన రెండు గెజిట్‌లకు స్థానిక కాంపిటెంట్ అధికారులు 21 రోజులపాటు అభ్యంతరాలు స్వీకరించారు. వాటిలో చౌటుప్పల్ నుంచి తొమ్మిది, ఆందోల్-జోగిపేట్ నుంచి 11 వచ్చినట్టు ఎన్‌హెచ్ఏఐ అధికారుల సమాచారం. ముఖ్యంగా చౌటుప్పల్‌లో ఆర్ఆర్ఆర్ జంక్షన్ రోడ్డు, ఇంటర్‌ఛేంజర్ నిర్మాణం చేపట్టాల్సి ఉండటంతో ఆయా గ్రామాల ప్రజానీకం తీవ్ర అభ్యంతరం లేవనెత్తినట్టు తెలిసింది. ఈ ప్రాంతంలో సాధ్యంకాకపోయినా(వయబిలిటి) ఇంటర్‌ఛేంజర్‌ను ఇక్కడే ఎందుకు ప్రతిపాదించారన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. చౌటుప్పల్ ఆర్డీవో పరిధిలోని వలిగొండ మండలం రెడ్లరేపాక నుంచి ఈ అభ్యంతరం వచ్చినట్టు తెలిసింది. ఇక ఆందోల్-జోగిపేట్‌తోపాటు చౌటుకూర్ నుంచి కూడా ఇదే తరహా అభ్యంతరాలు వచ్చాయని సమాచారం. ఇక్కడ కూడా ఆర్ఆర్ఆర్ జంక్షన్ సంబంధిత అభ్యంతరాలనే స్థానికులు లేవనెత్తినట్టు సమాచారం. మొత్తం 778.89 ఎకరాల భూమికిగాను ఫిర్యాదులు అందినట్టు అధికారులు అంటున్నారు. అభ్యంతరాల గడువు తుదిదశకు చేరుకున్న నేపథ్యంలో వాటిని స్థానిక కాంపిటెంట్ అథారిటీ అధికారులు(ఆర్డీవోలు) నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఏఐ)కు నివేదించనున్నారు. సంబంధిత అభ్యంతరాలపై సమగ్రంగా విచారణ జరిపి, స్థానికుల సందేహాలను తొలగించే ప్రయత్నాలు ఎన్‌హెచ్ఏఐ చేయనుంది. అనంతరం, ఆర్ఆర్ఆర్ తుది అలైన్‌మెంటు ఖరారు చేయడానికి ఇంకో మూడు నుంచి నాలుగు నెలల సమయం పట్టే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. భూసేకరణకు సంబంధించి పరిహారం, ఇతర వివాదాలు, కోర్టు కేసుల వంటి సమస్యలు ఏర్పడితే నిర్మాణంలో జాప్యం జరగవచ్చని చెబుతున్నారు. అభ్యంతరాలను పరిశీలించేందుకు ఒకసారి బహిరంగ విచారణ ఉండే అవకాశం ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెబుతున్నారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత వాటిని ఎన్‌హెచ్ఏఐ అధికారులు సైతం మరోసారి అధ్యయనం చేస్తారు. అనంతరం బహిరంగ విచారణ చేపడతారు. అభ్యంతరాలు లెవనెత్తిన, ఫిర్యాదు చేసిన రైతులు, ప్రజలు, ఇతరులకు అవగాహన కల్పిస్తారని తెలిసింది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఆర్ఆర్ఆర్ తనిర్మాణానికి కావాల్సిన భూమిపై హద్దులు ఏర్పాటు చేయడానికి వీలవుతుంది. ఆ తర్వాతే భూసేకరణకు గ్రీన్‌సిగ్నల్ వచ్చినట్టవుతుందని అధికారిక సమాచారం.

ఈతకొచ్చి ఇద్దరు.. కుంటలో మునిగి ఇద్దరు మృతి

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఘటనలు

నవతెలంగాణ ములుగు/మర్కుక్/హవేలి ఘనపూర్

వేర్వేరు ఘటనల్లో నీళ్లలో జారిపడి నలుగురు మృతిచెందారు ఈ ఘటనలు సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో ఆదివారం జరిగాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లికి చెందిన ముగ్గురు యువకులు వండ్లమూడి అక్షయ్ వెంకట్(27), రాజన్‌శర్మ(27), రిషబ్‌షా(27) సరదాగా సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కొండపోచమ్మసాగర్ సందర్శించడానికి ఆదివారం ఉదయం 6 గంటలకు వెళ్లారు. సాగర్‌లో సెల్ఫీ దిగుతుండగా అక్షయ్ వెంకట్ కాలు జారి నీళ్లలో పడిపోయాడు. పక్కనే ఉన్న రాజన్నశర్మ గమనించి స్నేహితుడిని కాపాడుకునే క్రమంలో అతనూ నీట మునిగిపోయాడు. ఇద్దరూ బయటకు రాకపోవడంతో రిషబ్‌షా.. వెంటనే మర్కుక్, ములుగు పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న గజ్వేల్ ఏసీపీ రమేష్, గజ్వేల్ రూరల్ ఇంచార్జి సీఐ కమలాకర్, ములుగు, మర్కుక్ ఎస్‌ఐలు రంగాకృష్ణగౌడ్, శ్రీశైలంయాదవ్.. గజ ఈతగాళ్లను రంగంలోకి దించి మృతదేహాలను వెలికి తీశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గోనేపల్లికి చెందిన సుశీల, తన సొదరి నాగమణి, సోదరుడు ఎరుకుల గంగారాంల కుటుంబసభ్యులతో కలిసి మొక్కు తీర్చుకునేందుకు మెదక్ జిల్లా హవేలిఘన్‌పూర్ మండలం తిమ్మాయిపల్లి అటవీ ప్రాంతంలో పల్లె పోచమ్మ ఆలయానికి ఆదివారం వెళ్లారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులంతా కలిసి సమీపంలో ఉన్న గిద్దకుంటలో స్నానానికి వెళ్లారు. స్నానానికి దిగిన గంగారాం, సుశీల కొడుకు లక్ష్మణ్ (18).. లోతు తెలియక గుంతలోకి జారుకొని ఒకరి తర్వాత మరొకరు నీటమునిగారు. లక్ష్మణ్ చేయి పైకి కనిపించడంతో గమనించిన సిద్దిరాములు వారిని కాపాడేందుకు చీరను అందించేందుకు ప్రయత్నించినా కాపాడలేకపోయాడు. వారు కుంటలో మునిగి మృతి చెందారు. మృతులు ఎరుకుల గంగారాం(34) మెదక్ మండలం రాజ్‌పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి. సమాచారం అందుకున్న ఎస్ఐ మురళి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీయించి సంచనామా నిర్వహించి మెదక్ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. లక్ష్మణ్ తల్లి సుశీల, గంగారాం భార్య మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జూన్ 20లోపు ఇంటర్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు మంగళవారంతో ముగియనున్నాయి. ఈనెల ఆరో తేదీన ఈ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈనెల 19 నాటికి ఇంటర్ ప్రధాన సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలు ముగిశాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4,64,626 మంది, ద్వితీయ సంవత్సరంలో 4,42,767 మంది కలిపి మొత్తం 9,07,393 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వారికోసం 1,443 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈనెల 12 నుంచి 14 కేంద్రాల్లో మూల్యాంకనం ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ఏడాది మంచిర్యాల, నిర్మల్‌లో కొత్తగా మూల్యాంకన కేంద్రాలను ప్రారంభించారు. వచ్చేనెల 20వ తేదీలోపు ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆదివారం ఇంటర్ బోర్డు కార్యదర్శి సయ్యద్ ఒమర్ జలీల్ హైదరాబాద్‌లోని గన్‌ఫౌండ్రీలో ఉన్న మహబూబియా జూనియర్ కాలేజీ, వెస్ట్‌మారెడ్ పల్లిలో ఉన్న కస్తూర్బాగాంధీ మహిళా కళాశాలలోని మూల్యాంకన కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట ఇంటర్ పరీక్షల నియంత్రణాధికారి అబ్దుల్ ఖాలిక్‌తోపాటు ఇతర అధికారులున్నారు. అధ్యాపకులు జవాబు పత్రాలను దిద్దుతున్న తీరును గమనించారు. వసతులను పరిశీలించారు. మూల్యాంకనం చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తప్పులు దొర్లకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

కొటాక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 27బికెసి, సి27, జి-బ్లాక్, బంద్రాకూర్ల కాంప్లెక్స్, బంద్రా(E), ముంబయి-400051.
బ్రాంచ్ ఆఫీస్: 3వ అంతస్తు, జెవెల్ పావని టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-82.

చరా/ స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2)& 8(6) నియమంతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద చరా/ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, **కోటాక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** ("సెక్యూర్డ్ క్రెడిటర్")కు తాకట్టు పెట్టబడిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన చరా/ స్థిరాస్తిని, **30-11-2021**న సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, వాటిని **1) మెసర్స్ శ్రీతి గ్యాస్ట్రిన్ మార్ట్**, దీని ప్రతినిధిమైన శ్రీ. ఏరా రాఘవేంద్ర (రుణగ్రహీత), ఇ.నెం.8-2-134, బద్రాన్ గల్లి ఓల్డ్ బీట్‌బజార్, వరంగల్-506007 మరియు **2)** శ్రీ. ఏరా రాధ కృష్ణ (హామీదారు & తాకట్టుదారు), ఇ.నెం.8-2-134, బద్రాన్ గల్లి ఓల్డ్ బీట్‌బజార్, వరంగల్-506007 మరియు **3)** శ్రీ. ఏరా రాధిక (హామీదారు & తాకట్టుదారు), ఇ.నెం.8-2-134, బద్రాన్ గల్లి ఓల్డ్ బీట్‌బజార్, వరంగల్-506007 మరియు **4)** శ్రీ.ఏరా రవణ (హామీదారు & తాకట్టుదారు), ఇ.నెం.8-2-134, బద్రాన్ గల్లి ఓల్డ్ బీట్‌బజార్, వరంగల్-506007 వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిలు రుణం **(1)** అనగా ఓడి ఖాతా నెం.**9811358980** & టిఎల్ నెం.**0572టిఎల్ 0100000116**కు సంబంధించి **21.05.2022** నాటికి **రూ.3,60,99,047/-** (రూపాయలు మూడుకోట్ల అరవై లక్షల తొంభైతొమ్మిది వేల నలభై ఏడు మాత్రమే) **మరియు రుణం (2)** అనగా **572టిఎల్0100000003**కు సంబంధించి **21.05.2022** నాటికి **రూ.60,88,526/-** (రూపాయలు అరవైలక్షల ఎనభై ఎనిమిది వేల ఐదువందల ఇరవై ఆరు మాత్రమే) మరియు **22 మే, 2022** నుండి దానిపై తదుపరి వడ్డీలు, ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాల రికవరీ కొరకు **"ఎక్కడ ఎలా ఉన్నది"** మరియు **"అది ఉన్నది అలానే"** మరియు **"నో రికోర్స్"** ప్రాతిపదికన **09 జూన్, 2022**న ఇ-వేలం రూపంలో విక్రయించబడుతుంది.

ఆస్తుల వివరణ, రిజర్వు ధర మరియు ధరావత్తు గురించిన వివరాలు మరింత సృష్టంగా దిగువ పట్టికలో చూపబడినవి.

ఆస్తుల వివరణ	మహేంద్ర పీచు, వరంగల్ జిల్లా వర్ధగూడ 74-60 చ.గ.ల విస్తీర్ణంతో సంబంధిత డోర్ నెం.8-1-113 కలిగిన ఖాళీ స్థలంతో ఇల్లు మరియు పై పేర్కొన్న ఆస్తి యొక్క సరిహద్దులు: **తూర్పు:** జి.కైలాసం ఇల్లు, **పడమర:** జి.భోగనోము లింగం ఇల్లు, **ఉత్తరం:** మున్సిపల్ లేన్ 8'-0", **దక్షిణం:** జి.యెల్లయ్య ఇల్లు. అన్ని భవనాలు మరియు నిర్మాణాలతోపాటు, భూమి తోడించబడిన పిల్లింగలు లేదా భూమికి అనుసంధానించబడిన దేనితోనైతే అత్యంతంగా బిగించబడిన, ప్రస్తుతం మరియు భవిష్యత్తు రెండింటి మరియు అన్ని మమూలు మరియు వాటికి సంబంధిత హక్కులతోసహా.
ఇ-వేలం తేదీ & సమయం	09-06-2022 at 11.00 PM to 12.00 Noon
స్థిరాస్తి కొరకు రీజర్వ్ ధర	**రూ.70,20,000/-** (రూపాయలు డెబ్భై లక్షల ఇరవై వేలు మాత్రమే)
ధరావత్తు	**రూ.7,02,000/-** (రూపాయలు ఏడులక్షల రెండు వేలు మాత్రమే)
బిందర్ తెరుచు ప్రదేశం.	కొటాక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, జెవెల్ పావని టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగుడ, హైదరాబాద్-500082.

ఇ-వేలం రూపంలో చరా/ స్థిరాస్తి అమ్మకం కొరకు నియమ నిబంధనలు:

1. ఆస్తి యొక్క తనిఖీ: ఆసక్తిగల పార్టీలు ఆస్తులను **27 మే, 2022 & 03 జూన్, 2022**న **ఉ.11.00గం.ల** నుండి **సా.5.00గం.ల** మధ్య తనిఖీ చేసుకోవచ్చును.
2. ధరావత్తును దాఖలుచేయుటకు చివరి తేది: **08 జూన్, 2022**న **సా.4.00గం.ల** వరకు.
3. ఇఎంఐఎల్‌ఎస్ ఆమోదిత సర్వీసు ప్రొవైడర్, మెసర్స్ ఆక్షన్ టైగర్ ద్వారా వేలం అమ్మకం అనునది **"ఆన్‌లైన్ ఇ-వేలం/ బిడ్డింగ్"** నిర్వహించబడును, దీని ఆఫీసు: అహ్మదాబాద్, గుజరాత్-380006, హెల్ప్‌లైన్ నెం.లు **(శ్రీ.ప్రవీణ్ కుమార్, ఫోన్ నెం.7961200515/ 9722778828,** మరియు హెల్ప్ లైన్ మెయిల్ ఐడి sales@AuctionTiger.net, వెబ్ పోర్టల్: www.AuctionTiger.net
4. నిర్ణీత ముగింపు సమయానికి ముందుగా చివరి ఐదు నిమిషాలలో ఒకవేళ బిడ్ ప్లేస్‌చేసిన విషయంలో 5(ఐదు) నిమిషాల ఆలో పొదగింపుతో **09 జూన్, 2022**న **ఉ.11.00గం.ల** నుండి **మ.2.00గం.ల** మధ్య వేలం అమ్మకం నిర్వహించబడును.
5. దాఖలు చేయబడు బిడ్ ధర, అధీకృత అధికారి ("ఏఓ")చే నిర్ణయించిన రిజర్వు ధరకు మించి ఉండాలి మరియు బిడ్డరుదారు తదుపరిగా మల్టీపుల్స్‌లో వారి ఆఫర్‌ను **రూ.25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే)** పెంచుకోవచ్చును.
6. ఏఓచే నిర్ణయించిన రిజర్వు ధర తక్కువకు ఆస్తి విక్రయించబడదు. రిజర్వు ధరకు తక్కువగా కోటాచేసిన బిడ్ తిరస్కరించబడును మరియు డిపాజిట్‌చేసిన ధరావత్తు జప్త చేయబడును.
7. సఫలీకృత బిడ్డరుదారు వెంటనే లేదా ఇ-వేలం అమ్మకం ప్రాసీడింగ్స్ ముగింపు నుండి తదుపరి పని రోజు ముగింపు ముందుగా ఇదివరకే చెల్లించిన (ధరావత్తుతోకలిపి) కొనుగోలు మొత్తంలో 25%ను చెల్లించాలి. కొనుగోలు ధరలో మిగిలిన 75%ను ఏఓ చే నిర్ణయించేరకు మరియు ప్రాకృపూర్వక ఒప్పందం ప్రకారం సదరు పొదగింపు కాలానికి లేదా బ్యాంకుచే అమ్మకంనిర్ధారించిన 15 (పదిహేను) రోజుల్లోపు చెల్లించాలి, విఫలం చెందితే కొనుగోలు ఇదివరకే చెల్లించిన/ డిపాజిట్ చేసిన మొత్తాలను బ్యాంకు జప్త చేస్తుంది మరియు తదుపరి అత్యధిక బిడ్డరుదారుకు అమ్మకం నిర్ధారించు అథారిటీ ఓపెకు ఉంటుంది.
8. బిడ్డరుదారులు ప్రాసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్డను దాఖలుచేయుటకు ముందుగా బిడ్ ఫారాలు మరియు అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు సదరు వెబ్‌సైట్: www.AuctionTiger.net దర్శించండి.
9. అన్ని విధాలా పూర్తిచేసిన సంబంధిత వివరాలతో సర్టిత ఫార్మాట్(ల)లో మాత్రమే ఆన్‌లైన్‌లో బిడ్డను సమర్పించాలి. ఏదేని ఇతర ఫార్మాట్‌లో సమర్పించిన బిడ్డ/ అసంపూర్తి బిడ్డ తిరస్కరించబడును.
10. అన్ని బిడ్ ఫారాలు దిగువ జెపెక్ పత్రాలు అనగా (ఎ) పాన్ కార్డు (2) ఆధార్ కార్డు/ పాస్‌పోర్ట్ (3) కరెంటు ఆడ్రస్ ప్రూఫ్ (4) వ్యాలిడ్ ఇ-మెయిల్ ఐడి (5) సంప్రదించు నెంబర్లు (మొబైల్/ ల్యాండ్‌లైన్) మొన వాటి కాపీలను సమర్పించాలి. సదరు పత్రాల యొక్క ఒరిజినల్స్‌ను పై సూచించిన ఇ-మెయిల్ ఐడిలకు సమర్పించాలి. అమ్మకపు నోటీసులో వివరించిన ఆస్తికి ఎదురుగా పేర్కొన్న ధరావత్తు (ఇఎంఐ)తో **హైదరాబాద్ వద్ద చెల్లుబాటుగునట్లుగా కొటాక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** వారిపేరున తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో సమర్పించాలి.
11. బ్యాంకు ఆమోదయోగ్యమైన ఫార్మాట్‌లో బ్యాంకుకు ధరావత్తు డిపాజిట్ రుజువుతో ఆసక్తిగల బిడ్డరుదారు సమర్పించాలి.
12. సెక్యూర్డు క్రెడిటర్ నుండి పూర్తి సంబంధిత సమాచారం పొందుటకు బిడ్డరుదారు వ్యాలిడ్ ఇ-మెయిల్ ఐడిని కలిగియుండాలి/ సర్వీస్ ప్రొవైడర్ ఇ-మెయిల్ ద్వారా మాత్రమే సమాచారం ఇస్తారు.
13. నిర్ణీత ఆసక్తిగల బిడ్డరుదారులు ఇ-వేలంలో పాల్గొనుటకు ఆస్లైన్/ నేరుగా శిక్షణ పొందుటకు పై పేర్కొన్న వివరాలపై సర్వీసు ప్రొవైడర్ వారిని సంప్రదించండి.
14. అయితే, ఏదేని సాంకేతిక లోపాలు/ పవర్ ఫెయిల్యూర్‌కు సంబంధించి అధీకృత అధికారి కాని లేదా సెక్యూర్డు క్రెడిటర్ లేదా సర్వీసు ప్రొవైడర్ బాధ్యులు కారు.
15. సఫలీకృతంకాని బిడ్డరుదారులకు ధరావత్తును ఇ-వేలం ప్రాసీడింగ్స్ ముగిసిన తేది నుండి 7 పని రోజుల్లోపు తిరిగి ఇవ్వబడును.
16. అమ్మకం అనునది బ్యాంకుచే నిర్ధారణ మేరకు ఉంటుంది. ఇ-వేలంకు నిర్ణయించిన తేదీ& సమయానికి ముందుగా సెక్యూర్డు క్రెడిటర్‌కు పూర్తి బకాయి మొత్తాలను రుణగ్రహీత/ హామీదారు(లు) చెల్లిస్తే, ఏలాంటి అమ్మకం నిర్వహించబడదు.
17. ఏటకు ఉన్నత సమాచారం మేరకు, పై పేర్కొన్న ఆస్తులపై ఏలాంటి రుణభారాలు లేవు, అయితే నిర్ణీత టెండరుదారులు బైటిల్/ రుణభారాలకు సంబంధించి వారి స్వంత తగిన మరియు సంతృప్త విచారణలు నిర్వహించుకోవాలి. పై పేర్కొన్న తాకట్టు ఆస్తికి సంబంధించి ప్రభుత